# శరీర వ్యాయామంతో చక్కటి ఆరోగ్యం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్స్

- పెడియాట్రిక్ హెచ్‌వోడీ సుదర్శన్ రాజ్

**శామీర్ పేట, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ):** ఆహారపు అలవాట్లు శారీరక వ్యాయామంతో చక్కటి ఆరోగ్యం పొందవచ్చని మెడిసిటీ హాస్పిటల్ పీడియాట్రిక్ హెచ్‌వోడీ డాక్టర్ సుదర్శన్ రాజ్ అన్నారు. అలియాబాద్ మున్సిపల్‌లో మెడిసిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఓబిసిటీపై అవగాహన కల్పించారు. జాతీయ ఓబిసిటీ అవగాహన నెలలో భాగంగా విద్యార్థులకు మెడిసిటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పిల్లల వైద్య విభాగం ఆధ్వర్యంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం అవగాహన కల్పించారు. ఈ సదస్సు దక్ష స్కూల్ అలియాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పలు భాగాలుగా ఆకర్షణీయంగా రూపొందించారు. ప్రారంభ ప్రశ్నాపత్రం విద్యార్థుల ప్రాథమిక అవగాహన, ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం ఓబిసిటీ గురించి తెలుసుకోవడానికి చిన్న ప్రశ్నాపత్రం అందజేశారు. ఆడియో-వీడియో ప్రసంగం పిల్లల వైద్య విభాగం అధ్యాపకులు సుదర్శన్ రాజ్ ఓబీసిటీ కారణాలు, దాని ప్రభావాలు నివారణ చర్యల గురించి వీడియో సహాయంతో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. అలాగే జూనియర్ డాక్టర్ల నాటిక ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలి అనారోగ్యకరమైన అలవాట్ల మధ్య తేడాలను చూపుతూ, జంక్ ఫుడ్ దుష్ప్రభావాలు సమతుల్య ఆహారం ప్రయోజనాలను ప్రతిబింబించే నాటికను ప్రదర్శించారు. మై ప్లేట్ కాన్సెప్ట్ ఫస్సయి మై ప్లేట్ నమూనాను విద్యార్థులకు పరిచయం చేసి, ధాన్యాలు, ప్రోటీన్లు, కూరగాయలు, పండ్లు పాల ఉత్పత్తులు సమతుల్యంగా తీసుకోవడం ప్రాముఖ్యతను వివరించారు. ట్రాఫిక్ లైట్ ఫుడ్ గేమ్ ఎరుపు, పసుపు, ఆకుపచ్చ ఆహారాల వర్గీకరణను ఆట రూపంలో నేర్పారు. విద్యార్థులు ఆకుపచ్చ (రోజూ తినదగిన ఆరోగ్యకరమైన ఆహారం), పసుపు (అప్పుడప్పుడు తినదగిన ఆహారం), ఎరుపు (పరిమితం చేయాల్సిన ఆహారం)గా వర్గీకరించడం ద్వారా ఆసక్తిగా పాల్గొన్నారు.

**ముగింపు ప్రశ్నాపత్రం :**

సెషన్ అనంతరం విద్యార్థుల అవగాహనలో వచ్చిన మార్పులను అంచనా వేసేందుకు మరో ప్రశ్నాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ పీడియాట్రిక్ హెచ్‌వోడి సుదర్శన్ రాజ్, ప్రొఫెసర్ సుమతి, మహిత, ప్రీతీ, అరవింద్, బద్రి, కళాశాల సింబంధి డైరెక్టర్ శివ శంకర్, విద్యార్థిలు, మార్కెటింగ్ సత్యనారాయణ, నవీన్ మరియు రాజు తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బుతో రోడ్డు మరమ్మతులు

- మాజీ ఎంపీటీసీ మాధవి మల్లేష్
- ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కదిలిన మాజీ ఎంపీటీసీ
- కంకర మిక్సింగ్‌తో చదును చేసిన వైనం
- మాజీ ఎంపీటీసీని అభినందించిన గ్రామస్తులు



**యాచారం, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** నాగార్జున సాగర్ హైవే రోడ్డు నుండి తక్కల్లపల్లి, మేడిపల్లి, కొత్తపల్లి పోవు రహదారిలో విద్యుత్ పవర్ ప్లాంట్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు భారీగా గుంతలు పడింది. ఈ మూడు గ్రామాల ప్రజలు వాహనదారులు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారు. గ్రామస్తులు ప్రభుత్వ అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోలేకపోయారు. మంగళవారం తక్కల్లపల్లి మాజీ సర్పంచ్ గడల మాధవి మల్లేష్, ఆ మూడు గ్రామాల ప్రజల ఇబ్బందులను గమనించి, తన సొంత నిధులతో కంకర మిక్సింగ్‌తో, జేసీబీ సహాయంతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. గ్రామస్తులు, వాహనదారులు మాజీ ఎంపీటీసీని అభినందించారు. ఈ రోడ్డును అధికారులు, ఏ రాజకీయ నాయకులు పట్టించుకోకపోయినా, మాజీ ఎంపీటీసీ గడల మాధవి మల్లేష్ ప్రజల కోసమే నిరంతరం కృషి చేస్తున్నారు. ఇలాంటి నాయకులని మిగతా రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బలవంతపు వసూళ్లు

- నలుగురు అరెస్ట్


అరెస్టయిన నిందితులు

**శామీర్ పేట, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** దేవుళ్ల పేరుతో బెదిరించి బలవంతపు వసూళ్లకు పాల్పడిన నలుగురిని శామీర్ పేట పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. శామీర్పేట్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫిర్యాదుదారు శివ సాయి నారాయణ, చంద్రరెడ్డి కాలనీ, తుంకుంట మున్సిపల్ మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంట్లో ఉన్న సమయంలో నలుగురు వ్యక్తులు శివసాయి ఇంట్లోకి ప్రవేశించారని అన్నారు. వారిలో ఒకరు ఆయన చేతికి దారం కట్టి, మరొకరు పేరు అడిగి పుస్తకంలో రాశారని, ఆ తరువాత వారు తుంకుంటలో దుర్గామాతను నెలకొలుపుతున్నామని రూ.20,000 చందా ఇవ్వాలని డిమాండ్ చేశారని పోలీసులు తెలిపారు. బాధితుడు తన దగ్గర లేవని చెప్పగా, తాము నీకు దారం కట్టామని, తప్పనిసరిగా ఇవ్వాలని, లేకపోతే వదలమని బెదిరించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఫోన్ పే ద్వారా బలవంతంగా రూ.500 చెల్లింపు చేయించుకున్నారని తెలిపారు. పోలీసుల విచారణలో అదే వ్యక్తులు మరో వ్యక్తి వద్ద రూ.2000 డిమాండ్ చేసి, దేవుళ్ల పేరుతో మరికొంత మందిని కూడా బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు బయటపడిందని పోలీసులు చెప్పారు. వారి పేర్లు నాగరాజు, శ్రీనాథ్, లక్ష్మణ్, రాజుగా తెలిసిందని, వారు తుంకుంటకు చెందినవారు కాదని, బీబీ నగర్ ప్రాంతానికి చెందినవారని పోలీసులు తెలిపారు. అసలు ఎటువంటి విగ్రహం పెట్టడమూ లేదని తేలింది. దీంతో బాధితుడు శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు వెంటనే నిందితులు నలుగురిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 4 సెల్‌ఫోన్లు, 2 బైక్‌లు, దారం బిండాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా శామీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనాథ్ మాట్లాడుతూ ఎవరు అయినా దేవుళ్ల పేరుతో బెదిరించి బలవంతపు వసూళ్లు చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇటువంటి వసూళ్లు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-09-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942517377 | సోమారం అశోక్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942517442 | లంక ఎ రెడ్డి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# అక్రమంగా నిర్మించిన షెడ్డు సీజ్


సీజ్ చేసిన అధికారులు

**శామీర్ పేట, సెప్టెంబర్ 16 (ఆంధ్రప్రభ) :** అనుమతి తీసుకోకుండా అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డును అధికారులు మంగళవారం సీజ్ చేశారు. తూంకుంట మున్సిపల్‌లోని సర్వే నెం.334లో నిర్మిస్తున్న అక్రమ షెడ్డు నిర్మాణాన్ని పలుమార్లు నోటీసులు జారీ చేయడం జరిగిందని టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ తెలిపారు. నోటీసులు జారీ చేసినా కూడా అధికారుల ఆదేశాలు బేఖాతరు చేస్తూ అట్టి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నందున మంగళవారం రోజున తూంకుంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి ఎ.శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ వెళ్లి అట్టి షెడ్డును సీజ్ చేశారు. మున్సిపల్‌లో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే సాహించేది లేదని టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిల్ కలెక్టర్లు మహేష్, రాంరెడ్డి, భీమా తదితరులు పాల్గొన్నారు.

**ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**కార్పొరేట్ కార్యాలయం:** 802, నటరాజ్ బై రుస్తుంజీ, వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, సర్ ఎం.వి.రోడ్, అంధేరీ ఈస్ట్, ముంబాయి - 400069, మహారాష్ట్ర.
**షాద్‌నగర్ శాఖ** : పాత ఇంటి నెం. 19-86/ఎ, కొత్త ఇంటి నెం. 12-74, సర్వే నెం. 188, బ్లాక్ నెం. 19, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, నేషనల్ హైవే ఎన్‌హెచ్-44, ఫరూక్‌నగర్, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-509216, జిల్లా- రంగారెడ్డి.

**అనుబంధం IV — స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎహెచ్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)/గ్యారంటారు(ల)కు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు(లు) జారీచేసి సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఇందుమూలంగా రుణగ్రహీత(లు)/గ్యారంటారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనపర్చుకున్నారు. హామీగల ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(8)యొక్క నిబంధనలను రుణగ్రహీతల యొక్క దృష్టికి తేవడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే దిగువ సూచించిన విధంగా మొత్తాలు మరియు ఆపై వడ్డీ కొరకు ఎహెచ్‌ఎఫ్‌ఎల్ వారి ఛార్జీకి లోబడి వుండగలదు.

| క్ర సం. | రుణగ్రహీత(ల) / సహ-రుణగ్రహీత యొక్క పేరు | హామీగల ఆస్తి యొక్క వివరం (స్థిరాస్తి) | డిమాండు నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | (కంబైన్ లోన్ కోడ్_నెం: 2590000108 షాద్‌నగర్ శాఖ) రామస్వామి కొడవాటి (రుణగ్రహీత) ఉషా కొడవాటి (సహ-రుణగ్రహీత) | ఎస్ఆర్ఓ ఫరూక్‌నగర్ వద్ద ఎలికట్ట గ్రామం, ఫరూక్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద 489.70చ.అ.ల నిర్మిత ఏరియా కవేలి మరియు ఆర్‌సిసి స్లాబ్ 778.85 చ.అ.లు 228.33చ.మీ.ల సమానమైన 273.08చ.గ.ల విస్తీర్ణంతో పాత నెం. 4-35, కొత్త 3-68లో ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** కొడవాటి పెంటయ్య యొక్క ఇల్లు, **పడమర:** 12'-00" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కొడవాటి మైసయ్య యొక్క ఇల్లు, మరియు **దక్షిణం:** వై పోచయ్య యొక్క ఇల్లు | 12-05-2025 ₹ 5,29,974.00 | 15-09-2025 |

ప్రదేశం : షాద్‌నగర్
తేది : 17-09-2025

సం/- అధీకృత అధికారి
ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్